

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 09-09-2022 సంపుటి : 04 సంచిక : 20 పేజీలు : 4 వెల : రూ 3-00

# రాజధానులకు జగన్ శఠగోపం?

మూడు రాజధానుల సాకుతో ఇప్పటిదాకా అమరావతి నిర్మాణాన్ని ఆపేసిన జగన్ లో జనం నుంచి ఛీత్కారాలు వచ్చినా, కోర్టులు మొట్టికాయలు వేసినా మార్పేమీ రాలేదు. అమరావతిపై కసితో, పగతో రగిలిపోతున్న జగన్ ఇప్పుడు ఏపీ రాజధానిని సర్వనాశనం చేసేందుకే పక్కా స్కెచ్ రెడీ చేస్తున్నారు. రాజధాని ప్రణాళికల్లో మార్పులకు వీలుగా సీఆర్డీయే చట్టానికి సవరణలు చేస్తూ కేబినెట్ సమావేశం ఆమోదించడమే ఇందుకు ఉదాహరణ. రాజధాని కోసం రైతులిచ్చిన భూముల్లో ఇళ్ల స్థలాల కేటాయింపు సీఆర్డీయే చట్టానికి విరుద్ధమని గతంలోనే హైకోర్టు తీర్పు చెప్పింది. ఇప్పుడు దొడ్డిదారిన ఆ చట్టాన్ని సవరించి అమరావతిని మురికివాడగా మార్చేందుకు జగన్ రంగం సిద్ధం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజధాని అమరావతి నిర్మాణానికి రైతుల నుంచి సమీకరించిన



భూమిలో పేదలందరికీ ఇళ్లు పథకం కింద బయటి ప్రాంతాల వారికి ఇళ్లస్థలాలు కేటాయించాలన్న ఏపీ సర్కార్ నిర్ణయాన్ని గతంలో హైకోర్టు నిలిపి వేసింది. దీంతో తన పంతం నెగ్గించుకునేందుకు ఏకంగా సీఆర్డీయే చట్టాన్నే సవరించాలనే తెంపరితనానికి జగన్ సర్కార్ రెడీ అయిపోయింది. రాజధాని పర్స్ పెక్టివ్ ప్లాన్, బృహత్తర ప్రణాళిక, మౌలిక వసతుల ప్లాన్ లో ఇష్టానుసారం మార్పులు చేసేందుకు వీలు కల్పిస్తూ సీఆర్డీయే చట్టంలో ప్రతిపాదించిన సవరణలకు రాష్ట్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. 2014 నాటి సీఆర్డీయే చట్టంలోని 41(1), 41(3) సెక్షన్లను సవరించడంతో పాటు, కొత్తగా 41(6) సెక్షన్ చేర్చింది. 2 (22)సెక్షన్ ను సవరించడంతో పాటు కొత్తగా 53(1) సెక్షన్ జత చేసింది. రాజధానిలో గృహనిర్మాణ పథకానికి రాష్ట్రంలోని ఏ ప్రాంతం వారైనా అర్హులే అంటూ.. అమరావతిని నాశనం చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందనే ఆరోపణలు విపక్షాల నుంచి వస్తున్నాయి.సీఆర్డీయే చట్టం ప్రకారం రాజధాని పర్స్ పెక్టివ్ ప్లాన్ ను పదేళ్ల దాకా మార్చడానికి వీల్లేదు. తర్వాత కూడా గ్రామసభల ఆమోదంతోనే మార్పుచేర్పులు చేయాలి. అలాంటి అమరావతిలో అశాంతి రేకెత్తించేందుకు, ఘర్షణలు తలెత్తేలా చేసేందుకు ఏపీ ప్రభుత్వ పెద్దలు మాస్టర్ ప్లాన్ వేశారంటున్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు ముసుగులో సీఆర్డీయే చట్టంతో పాటు, ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్స్, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీల చట్టంలోనూ ప్రభుత్వం సవరణలు ప్రతిపాదించింది. అయితే వీటిలో సీఆర్డీయే చట్టంలో ప్రతిపాదించిన సవరణలే అత్యంత కీలకమైనవి.రాజధానికి భూముల్లో బయటివారికి ఇళ్ల స్థలాల కేటాయింపు జోనల్ రెగ్యులేషన్ విధానానికి వ్యతిరేకమని హైకోర్టు ధర్మాసనం 2020 మార్చి 23న స్పష్టం చేసింది. రాజధాని మాస్టర్ ప్లాన్లో మార్పులు చేయడానికి వీల్లేదని, ఉన్నది ఉన్నట్టు రాజధాని నగరాన్ని అభివృద్ధి చేయాలని 2022 మార్చి 3న ఇచ్చిన మరో తీర్పులో హైకోర్టు ధర్మాసనం విస్పష్టంగా చెప్పింది. దానికి భిన్నంగా ఇప్పుడు రాజధాని మాస్టర్ ప్లాన్లో ఇష్టానుసారం మార్పులు చేసేందుకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం సీఆర్డీయే చట్టానికి సవరణలు తేవడం హైకోర్టు తీర్పుల్ని ఉల్లంఘించడమే అవుతుందంటున్నారు. పర్సన్ ఇన్ చార్జులుగా ఉన్న ప్రభుత్వ అధికారుల నుంచి ప్రతిపాదన తీసుకుని, రాజధాని ప్రణాళికల్లో మార్పులు చేసేందుకే ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేసిందని న్యాయనిపుణులు అంటున్నారు. సీఆర్డీయే చట్టంలో గతంలో లేని సెక్షన్ 53(1)ని ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా ప్రతిపాదించింది.అమరావతి నిర్మాణానికి రైతుల నుంచి సేకరించిన భూమిలో 1251 ఎకరాల్లో గుంటూరు జిల్లా తాడేపల్లి, పెదకాకాని, మంగళగిరి, దుగ్గిరాల మండలాలతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 54,307 మంది ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు రాజధానిలో ఇళ్లస్థలాలు కేటాయిస్తూ ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 25న జీఓ 107 జారీ చేసింది. రైతుల నుంచి సేకరించిన భూముల్లో ఇళ్లస్థలాలు ఇవ్వడం సీఆర్డీయే చట్ట నిబంధనలకు విరుద్ధమని కోర్టు తేల్చిచెప్పింది. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నం. 107ని సస్పెండ్ చేసింది. అయినప్పటికీ చట్టాన్నే సవరించాలని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం.ఏపీలో మళ్లీ అధికారంలోకి వచ్చే ఛాన్స్ వైసీపీకి లేదని, ప్రస్తుత ప్రభుత్వానికి కూడా త్వరలోనే నూకలు చెల్లిపోయే పరిస్థితి రావచ్చని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ప్రభుత్వాన్ని నిలబెట్టుకునేందుకే తన శక్తియుక్తులను వినియోగించాల్సిన జగన్ రెడ్డి ఒక్క అమరావతికే కాదు.. తానే చెబుతున్న మూడు రాజధానుల అంశానికి కూడా ఎగనామం పెట్టేయొచ్చనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

# సీపీఎస్ తొందరపాటు హామీ.. ఏపీ సర్కార్ ఒప్పుకోలు



జగన్ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీ సిపీఎస్ రద్దుపై పూర్తిగా చేతులెత్తేసారు. ఆ హామీ అవగాహన లేక తొందరపడ్డామని మంత్రి బొత్సా తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సీపీఎస్? రద్దు చేయాల్సిం దేనని ఉద్యోగసంఘాల నేతలు స్పష్టంచేశారు. మరోవైపు ప్రభుత్వం ప్రతిపాదించిన జీపీఎస్?కు ఒప్పు కునే ప్రసక్తే లేదన్నారు. ఇదిలావుంటే.. సీపీఎస్ రద్దు చేస్తామని ఏదో తొందరపాటులో హామీ ఇచ్చామని.. జీపీ ఎస్?లోనూ ఇంకా సదుపాయాలు పెంచుతామని మంత్రి బొత్స తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది.సీపీఎస్?పై ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రుల కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్?రెడ్డి, ఆదిమూలపు సురేష్?లు సీపీఎస్? కంటే మెరుగైన జీపీఎస్? తెచ్చామని తెలిపారు. దీనికి ఎట్టి పరిస్థితుల్లోనైనా ఓపీఎస్? అమలు చేయాలని, జీపీ ఎస్? ఒప్పుకునే ప్రసక్తే లేదని ఉద్యోగ సంఘాలు నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ఏపీజేఏసీ అమరా వ తి, ఏపీ సీపీఎస్ యూఎస్ సంఘాలు, ఏపీసీపీఎస్ ఈఏ సంఘాలు దూరంగా ఉన్నాయిఉద్యోగి బేసిక్ పే పై 33 శాతం పింఛన్ లభిస్తుందని, పదేళ్ల సర్వీస్ పూర్తయితే కనీసం రూ.10వేల పింఛన్ లభిస్తుంది. దీంతోపాటు జీపీఎస్‌లో కుటుంబ పింఛన్, ఆరోగ్యభద్రత, ప్రమాద బీమా కల్పిం చేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రులు తెలిపారు. సీపీఎస్‌లో లేని ఈహెచ్ ఎస్‌ను జీపీఎస్‌లో చేర్చామని, తాము జీపిఎస్ కు చట్టబద్ధత కల్పిస్తామని మంత్రులు నచ్చజెప్పచూశారు. కానీ ప్రభుత్వ ప్రతిపాదనలను ఉద్యో గ సంఘాల నేతలు నిరాకరించారు. ఈ సమావేశంలో ఏపీ జేఏసీ నేతలు బండి శ్రీనివాసరావు, హృద య రాజు, ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్య క్షుడు వెంకట్రామిరెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షుడుఎన్ వెంకటేశ్వర్లు, ఎస్‌టీయూ అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ఏపీటీ ఎఫ్ నేత చిరంజీవులు పాల్గొన్నారు.కాగా తమకున్న అవకాశాలు, పరిస్థితులను అనుసరించి జీపీ ఎస్‌లో మరిన్ని మార్పులు చేశామని, జీపీ ఎస్‌కు చట్టబద్ధత కంటే మించి ప్రభుత్వం మరేమీ చేయలేదని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఉద్యోగులకు ఉన్నంత భద్రత మరెవరికీ లేదని అన్నారు. అలాగే ఉద్యోగులపై ఉన్న కేసు లను సీఎం దృష్టికి తీసికెళ్లి సానుకూల నిర్ణయం తీసుకోగలమన్నారు. కాగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికే ఎంతో ప్రయత్నించామని పరిశీలిస్తే ఎంతో కష్టసాధ్యమనిపించి ముందుకు వెళ్లలేక పోయామని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీపీఎస్ రద్దు అనేది మా జీవన్మరణ సమస్య అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సీఎం అయితే తమ సమస్య పరిష్కారమవుతుందని ఆశించామన్నారు. చేయగలిగేవే చెప్తానని ఎన్నికలకు ముందు జగన్ అన్నారని గుర్తు చేశారు. జీపీఎస్ గురించి తప్ప.. ఇతర అంశంపై మాట్లాడేది లేదని మంత్రులు అన్నా రని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఝార్ఖండ్‌లో సీపీఎస్ రద్దు చేశారని ఉద్యోగులు తెలిపారు. ఇచ్చిన హామీని సీఎం జగన్ హామీ అమలు చేయాలని డిమాండ్? చేశారు.

# ఏపీలోని ఆరు జిల్లాలకు భారీ వర్షం హెచ్చరికలు

అమరావతి: రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ పేర్కొన్నది. ఏపీలోని ఆరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచానా వేసింది. కర్నాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నది పొంగి ప్రవహిస్తున్నది. ఫలితంగా కృష్ణా రివర్ బేసిన్‌లోని శ్రీశైలం, ప్రకాశం బరాజ్‌లు నిండుకుండలా మారాయి. నాగార్జునసాగర్‌లోకి భారీ వరదలు రావడంతో 20 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2.93 లక్షల క్యూసెక్కుల నీటిని స్పిల్‌వే ద్వారా వదులుతున్నారు.పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో నేడు అల్పపీడనం



ఏర్పడి.. రానున్న 24 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌లోని 6 జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికను భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.సముద్రం అల్లకల్లోలంగా ఉంటున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లిన వారు వెంటనే తిరిగి రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, రవాణా వ్యవస్థకు అంతరాయం ఏర్పడడంతోపాటు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయే ప్రమాదం ఉన్నదని ఐఎండీ పేర్కొంది. వరి, అరటి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉండనున్నది. వీటిని దృష్టిలో ఉంచుకుని అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు పాత భవనాలు / ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని, చెరువులు, కాలువలు, నదులు, విద్యుత్ స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలని ఐఎండీ సూచించింది.

# ఏపీ ప్రభుత్వం, పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి : ఏపీ ప్రభుత్వం, పోలీసుల వైఖరిపై ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పాదయాత్రకు అనుమతి ఇవ్వలేదని అమరావతి పరిరక్షణ సమితి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. అనుమతిపై సాయంత్రంలోగా ఏ విషయం తేల్చాలని పోలీసులకు కోర్టు ఆదేశించింది. లేకపోతే శుక్రవారం ఉదయమే మొదటి కేసుగా విచారిస్తామని తేల్చి చెప్పింది .ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజ ధాని అమరావతిని ఉంచాలంటూ అమరావతి ఉద్యమం ప్రారంభమై వెయ్యి రోజులు పూర్తి చేసుకుంటు న్న సందర్భంగా పరిరక్షణ సమితితో పాటు పలు ఉద్యమ సంఘాలు ఈనెల 12 నుంచి మహాపాద యాత్రను తలపెట్టాయి. ఈ య్రా అమరావతి నుంచి అరసవల్లి వరకు నిర్వహించను న్నారు. ఈ పాదయాత్రకు పోలీసు లు అనుమతులు ఇవ్వకపోవడంతో ఉద్యమ నాయకులు నిన్న హైకోర్టును ఆశ్రయించాయి.




# ప్రభుత్వ ప్రాపకం కోసమే ఏపీ పోలీసుల ఆరాటం : చంద్రబాబు



అమరావతి : ప్రభుత్వ ప్రాపకం కోసం ఏపీ పోలీసులు మరీ సాగిలపడడాన్ని ప్రజలెవ్వరూ ఆవెూదించరని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఏపీ పోలీస్ అనే బ్రాండ్ సర్వనాశనం కావడానికి ప్రజలకు పోలీసు లపై నమ్మకం పోవడానికి ప్రస్తుతం ఏపీలో జరుగుతునే కొన్ని ఘటనలుచాలని ట్విట్టర్ లో ఆరోపించారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునేది నిందితులను రక్షించేందుకు కాదని గుర్తించుకోవాలని అన్నారు.పోలీసులు చట్టం ప్రకారం పనిచేయాలని సూచించారు. కుప్పంలో నిరసనలు చేపడితే హత్యాయత్నం కేసుపెట్టారని మండిపడ్డారు. విజయవాడలో దాడి చేసి కన్ను పోగొడితే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని ఆరోపించారు. ఈ రెండు ఘటనల్లో వ్యవహరించిన తీరు పోలీసు శాఖ ప్రతిష్టకే మాయని మచ్చగా మిగులుతుందని అన్నారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పోవడానికి ఈ ఘటన చాలని పేర్కొన్నారు. పోలీసులు తమ శాఖ పనితీరు, తాము ఎటువైపో స్పష్టంగా చెప్పారని విమర్శించారు.

# జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్‌ను ఆవిష్కరించిన మంత్రి రోజా



అమరావతి : రాష్ట్రంలోని క్రీడాకారులకు అండగా ఉంటూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం 'జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్' ను తీసుకువచ్చినట్లు ఏపీ క్రీడలు, యువజన సర్వీసు శాఖల మంత్రి ఆర్‌కే రోజా చెప్పారు. రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఏపీ సచివాలయంలో శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డితోపాటు పలువురు క్రీడా శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రోజా జగనన్న స్పోర్ట్స్ యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలతోపాటు జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌ల ఏర్పాటు, జగనన్న స్పోర్ట్స్ యాప్‌ను ఉపయోగించుకునే విధానం, నూతన స్పోర్ట్స్ పాలసీపై మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేసి రాష్ట్రంలోని అన్ని క్రీడా సంఘాలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ.. క్రీడలకు సంబంధించి పలు ప్రయోజనాలు అందివ్వనున్న జగనన్న యాప్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లను ఏర్పాటుచేయడంతోపాటు క్రీడాకారులకు పలు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులు ఈ యాప్‌లో తమ ఆటకు సంబంధించిన సమాచారాన్ని పొందుపర్చ డం ద్వారా ప్రోత్సాహకాలు అందుకునే oదుకు వీలుంటుందని చెప్పారు.

# సంపాదకీయం

శుక్రవారం 09-09-2022

## లిక్కర్ డొంక కదులుతోందా

ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఈడీ దాడులు ప్రారంభమయ్యాయి. దేశ వ్యాప్తంగా ఏకకాలంలో దాదాపు 40 ప్రాంతాలలో ఈడీ దాడులు నిర్వహించింది. ఒక వైపు సీబీఐ, మరో వైపు ఈడీ ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో స్పీడ్ పెంచేశాయి. దీంతో దేశ వ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయిఅసలు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం రాజకీయంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. కేంద్రం తాన రాజకీయప్రత్యర్థులను వేధించడానికే కేంద్ర దర్యాప్తు సంస్థలను వినియోగించుకుంటోందన్న విమర్శల నేపథ్యంలో ఢిల్లీ లిక్కర్ స్కాం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కుంభకోణంలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను సీబీఐ ఎఫ్ఐఆర్ లో ఏ1గా నమోదు చేయడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.అలాగే ఒక వైపు సీబీఐ దర్యాప్తు జరుగుతుండగానే ఈడీ రంగంలోకి దిగడం, ఢిల్లీ, లక్నో, గురుగావ్, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లలో ఏకంగా ముప్పై చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లో ఈడీల సోదాలతో ఒక్క సారిగా పొలిటికల్ హీట్ పెరిగింది. ఇక హైదరాబాద్ లో అయితే సీబీఐ ఎఫ్ఐఆర్‌లో ఉన్న రామచంద్ర పిళ్లై తో పాటు అభిషేక్ రావ్, సూదిని సృజన్ రెడ్డి, గండ్రప్రేమ్ సాగర్ నివాసాలు, కార్యాలయాలపై ఈడీ సోదాలు జరుగుతున్నాయి. అలాగే ఒక ప్రముఖ రాజకీయ నేత పీఏ నివాసంపై కూడా ఈడీ దాడులు చేసినట్లు చెబుతున్నారు.ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉండటం, రాజకీయ నాయకుల ప్రమేయం ఉందన్న వార్తలు రావడంతో అంతటా ఈడీ సోదాలపై ఆసక్తి కనబరుస్తున్నారు.ఈ కుంభ కోణంలో తెలంగాణ సీఎం కుమార్తె, ఎమ్మెల్సీ కవిత పేరు ఉందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే తనపై ఆరోపణలు చేయకుండా ఆమె కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్నారు. అలాగే ఈ కేసులో విజయసాయిరెడ్డితో పాటు జగన్ సతీమణి పేరు కూడా ఉందని టీడీపీ ఆరోపిస్తున్నది. దీనిపై రాజకీయదుమారం కొనసాగుతోంది.సీబీఐ ఈడీ విచారణలతో రాజకీయంగానూ కీలక పరిణామాలు చోటు చేసుకోవడం అనివార్యంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే ఈ కేసులో మద్యం లిక్కర్ సిండికేట్ల తరపున డిపాజిట్ కట్టిన విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడు శరత్ చంద్రారెడ్డిపై ఈడీ దాడులు ఎందుకు జరగడం లేదని తెలుగుదేశం ప్రశ్నిస్తోంది. ఎంపిక చేసిన వ్యక్తులు లక్ష్యంగానే ఈడీ, సీబీఐ దర్యాప్తు జరుగుతోందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.యల్ ఎస్టేట్ సంస్థ ఫీనిక్స్ వ్యవహారంలో ఏకంగా తెలంగాణ సీఎస్ ప్రమేయంపై ఈడీ విచారణ ప్రారంభించడంతో తెలంగాణ సర్కార్ ఉక్కిరి బిక్కిరి అవుతోందని, మొత్తంగా ఈడీ దూకుడుతో తెలంగాణలో స్కాముల డొంక కదులుతోందనీ పరిశీలకులు అంటున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం అటు తిరిగి ఇటు తిరిగి తెలంగాణ ప్రభుత్వానికి తలనొప్పులు తీసుకువచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈ కేసుపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. ఆ కారణంగానే ఢిల్లీ లిక్కర్ స్కారం వ్యవహారం తెలంగాణలో ప్రపంకనలు సృష్టిస్తోంది. ఈ కుంభకోణంపై ఇప్పటికే సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు సాగిస్తుండగా, ఇప్పుడు ఈడీ కూడా రంగంలోనికి దిగింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో దేశ వ్యాప్తంగా ఈడీ నిర్వహిస్తున్న సోదాలలో బాగంగా హైదరాబాద్ లో కూడా ఈడీ దాడులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. లిక్కర్ స్కాం కు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ సీఎం కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సన్నిహితులు ఆరుగురిని ఈడీ బుధవారం ఉదయం నుంచి విచారిస్తున్నట్లు తెలిసింది. ఈ విచారణను హైదరాబాద్ కు చెందిన ఈడీ అధికారులు కాకుండా ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మంగళవారం నుంచి హైదరాబాద్ లోఅరుణ్ రామచంద్రన్ పిళ్లైతో సహా మరో ఐదుగురి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు జరుగుతున్న సంగతి తెలిసిందే. బోయినపల్లి అభిషేక్ రావ్, సూదిని సృజన్ రెడ్డి, గండ్ర ప్రేమ్ సాగర్ నివాసాలు, కార్యాలయాలలో ఈడీ సోదాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాబిన్ డిస్టిలర్స్ ప్రధాన కార్యాలయంపై కూడా దాడులు కొనసాగుతున్నాయి. ఒక వైపు సోదాలు జరుగుతుండగానే కవిత సన్నిహితులను ఈడీ అధికారులు విచారిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనికి తోడు ఇటీవల హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ సంస్థ ఫీనిక్స్ పై ఐటీ అధికారులు దాడులు చేసిన సంగతి విదితమే. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-45లోని ఫీనిక్స్ సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు కంపెనీ చైర్మన్ చుక్కపల్లి సురేష్, కంపెనీ డైరెక్టర్ల నివాసాలపై మదాపూర్‌లోని ఫీనిక్స్ ఐటీ సెజ్‌పైనా కూడా ఐటీ దాడులు జరిగిన నేపథ్యంలో ఆ కేసుకు సంబంధించి కూడా ఈడీ ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఫీనెక్స్ వ్యవహారంలో తెలంగాణ సీఎస్ సోమేష్ కుమార్ కు లింకులు ఉన్నట్లుగా అందిన సమాచారంపై కూడా ఈడీ విచారిస్తున్నట్లు తెలిసింది. ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోంది. వెంచర్స్, రియల్ ఎస్టేట్ ఇన్‌ఫ్రాలో ఫీనిక్స్ పెట్టుబడులు ఉన్నాయి. కాగా ఫీనిక్స్‌లో చాలా మంది రాజకీయ ప్రముఖుల పెట్టుబడులు ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఫీనిక్స్ వ్యవహారంలో తెలంగాణ సీఎస్ సురేష్ కుమార్ కు లింకులపై ఈడీ ఆరా తీయడం సంచలనం సృష్టించింది. అలాగే ఈ కేసులో విజయసాయిరెడ్డితో పాటు జగన్ సతీమణి పేరు కూడా ఉందని టీడీపీ ఆరోపిస్తున్నది. దీనిపై రాజకీయదుమారం కొనసాగుతోంది. సీబీఐ ఈడీ విచారణలతో రాజకీయంగానూ కీలక పరిణామాలు చోటు చేసుకోవడం అనివార్యంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారుమోడీ విధానాలను విమర్శించే, వ్యతిరేకించే వారి దూకుడు తగ్గించేందుకే కేంద్రం కేంద్ర దర్యాప్తు సంస్థలను వినియోగిస్తోందన్న విమర్శలకు ఈడీ దాడులు నిర్వహిస్తున్న తీరు అద్దం పడుతోందని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ కుంభ కోణంలో చాలా మంది 'పెద్దల' పేర్లు బయటకు వచ్చినప్పటికీ దాడులు 'చిన్న'లపైనే జరగడం అనుమానాలకు తావిస్తోందనీ, కేంద్రంపై కేంద్ర దర్యాప్తు సంస్థలను అనుచితంగా ఉపయోగిస్తోందన్న విమర్శలకు బలం చేకూర్చేదిగా ఉందనీ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ నామస్మరణ..



విజయవాడ, సెప్టెంబర్ 8, జూనియర్ ఎన్టీఆర్‌ను అమిత్ షా ఎందుకు కలిశారో ఏమో.. అప్పటి నుంచి ఏపీ బీజేపీ నేతలు ఆయన నామస్మరణే చేస్తున్నారు. సందర్భం ఏదైనా సరే.. జూనియర్ పేరునే ప్రస్తావిస్తున్నారు. నిన్నటి వరకు పవన్ కల్యాణ్ పేరును కలవరించే కమలనాథులు ఇప్పుడు జూనియర్ వెంట పడటం ఆసక్తికరంగా మారింది.గత నెల 21న మునుగోడు బహిరంగ సభకు వచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్‌లో జూనియర్ ఎన్టీఆర్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అప్పటి వరకు బీజేపీతో కానీ బీజేపీ నేతలతో కానీ ఎటువంటి సంబంధాలులేని జూనియర్‌ను ప్రత్యేకంగా పిలిపించుకుని మరీ అమిత్ షా కలవడంపై ఇప్పటికీ రకరకాల విశ్లేషణలు నడుస్తూనే ఉన్నాయి. షా ఎందుకు జూనియర్ ను కలిసారన్నది ఇంత వరకు అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. విషయం ఏదైతేనేమి? పొలిటికల్ మైలేజీని పట్టేయడమే ముఖ్యం అనుకున్నట్టున్న నాయకులంతా జూనియర్ జపం చేస్తున్నారు.ఎందుకు కలిసారన్న సంగతి అటుంచితే.. ఏపీ బీజేపీ నేతలు మాత్రం జూనియర్ ఎన్టీఆర్ మీద ఎక్కడాలేని అభిమానం, ఆప్యాయత, ప్రేమ కురిపిస్తున్నారు. ఇలా చేయడానికి వాళ్లు సమయం సందర్భం కూడా చూసుకోవడం లేదు. విజయవాడలోని ఏపీ బీజేపీ కార్యాలయంలో గురుపూజోత్సవం జరిగింది. అందులో ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు పాల్గొన్నారు. గురువుల గొప్పతనాన్ని వివరించడానికి ఆయన ఏం చేశారో తెలుసా? జూనియర్ ఎన్టీఆర్‌ను, ఆయన నేర్చుకున్న భరతనాట్యాన్ని.. ఆయన బాల నటుడిగా నటించిన బాల రామాయణాన్ని ఉదాహరణగా చెప్పారు వీర్రాజు.రాజమండ్రిలో ప్రెస్‌మీట్ పెట్టిన సోము వీర్రాజు అక్కడా జూనియర్ ప్రస్తావన తెచ్చారు. పార్టీ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటామని చెబుతూనే.. ఎన్టీఆర్‌తో ప్రచారం చేయించుకుంటామని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు రాష్ట్ర బీజేపీ చీఫ్.సోము వీర్రాజే కాదు? బీజేపీ ఎంపీ జీవీఎల్ కూడా ఇదే లైన్‌లో ఉన్నారు. వీర్రాజు చేసిన కామెంట్స్‌తో విభేదించలేదు.. అవుననీ చెప్పలేదు. కానీ కమలనాథుల శ్రుతి మాత్రం ఒకే ట్యూన్‌లో ఉంది.ఏపీలో బీజేపీ జనసేన పొత్తులో ఉన్నాయి. పవన్ కల్యాణ్ ఏం అన్నా.. బీజేపీ నేతలు ఆయన చుట్టే తిరుగుతూ ఆయన పేరే ప్రస్తావిస్తూ ఉంటారు. ఓట్లు చీలకుండా ఉండాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకంకావాలని పవన్ అంటే? టీడీపీతో కుదరబోదని బీజేపీ నేతలు చెబుతారు. కానీ పవన్‌ను ఏం అనే వాళ్లు కాదు. ఈ మధ్య బీజేపీ నేతల మనసు జూనియర్ ఎన్టీఆర్ వైపు మళ్లినట్టుంది. పవన్‌ను వదలిలేసి జూనియర్ ఎన్టీఆర్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఎన్టీఆర్ మనసులో ఏం ఉందో ఏమో.. ఏపీ బీజేపీ నాయకులు మాత్రం ఆయన్ను.. ఆయన పేరును వాడేస్తున్నారు.మరో వైపు తెలంగాణ బీజేపీ నేతలు పొరపాటు పడ్డారా? సినిమా హీరోల విషయంలో తడబడ్డారా? అంటే బీజేపీలో ఇదే ప్రచారం జరుగుతుంది. నిఖిల్ కి బదులు నితిన్ ను ఆహ్వానించారన్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. బీజేపీలో ఈ అంశం పెద్ద యెత్తున చర్చ జరుగుతోంది. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర ముగింపు సభకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. ఆ కార్యక్రమం ముగియకుండానే వరంగల్ నుంచి నేరుగా బయలు దేరి హైదరాబాద్ నోవాటెల్ హోటల్ కు చేరుకున్నారు.ఆయన నితిన్ ను కలుస్తారని ముందుగానే వార్తలు వచ్చాయి. కాసేపు ముచ్చటించి వెళ్లిపోయారు. నితిన్ తాను పార్టీ ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పినట్లు కూడా వార్తలు వచ్చాయి. కానీ జేపీ నడ్డా కలవాలనుకుంది నితిన్ ను కాదట. కార్తికేయ 2 హీరో నిఖిల్ ని అట. కార్తికేయ 2 సినిమా బాలివుడ్ లోనూ హిట్ టాక్ తెచ్చుకుంది. ఆయనను కలవాలని జేపీ నడ్డా భావించారంటున్నారు. ఆయన పొరపాటున బీజేపీ నేతలకు నిఖిల్ కు బదులు నితిన్ పిలవాలని అనడంతోనే ఈ తప్పిదం జరిగిందంటున్నారు. అయితే పేరులో కన్ఫ్యూజన్ అయిన బీజేపీ నేతలు నిఖిల్ ను బదులు నితిన్ ను పిలిచారంటున్నారు. తెలంగాణలో హీరో నిఖిల్ ఫేమస్ కావడంతో ఆయననే కలవాలనుకుంటున్నారని భావించి బీజేపీ నేతలు పిలిచారట. కానీ వాస్తవానికి జేపీ నడ్డా కలవాలనుకున్నది మరో హీరో నిఖిల్ ని అని అంటున్నారు. నిఖిల్ కు, నితిన్ కు తేడా తెలియని బీజేపీ నేతలు నితిన్ ను పిలిచారన్న టాక్ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తుంది.

## నాడు నేడు తరహాలో పీఎం శ్రీ' పేరిట కొత్తగా స్కూళ్లు

విజయవాడ, సెప్టెంబర్ 8, విద్యారంగ సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక 'మనబడి నాడు ? నేడు' కార్యక్రమం పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవగా తాజాగా కేంద్ర ప్రభుత్వానికీ స్ఫూర్తిదాయకమైంది. నాడు ? నేడు తరహాలో అన్ని సదుపాయాలతో 'పీఎం శ్రీ' పేరిట కొత్తగా స్కూళ్లను ప్రారంభించాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 14,500కు పైగా స్కూళ్లను ప్రారంభించనున్నారు. ప్రాజెక్టు ప్రాతిపదికన ఐదేళ్లపాటు కొనసాగనున్నాయి.ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ మనబడి నాడు ? నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. పాఠశాలల్లో పూర్తి మౌలిక సదుపాయాలను సమకూర్చడమే కాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువులు కొనసాగేలా చర్యలు చేపట్టారు. విద్యా ప్రమాణాలు పెరిగేలా పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేపట్టారు.జగనన్న విద్యాకానుకతోపాటు ఆంగ్ల మాధ్యమం, ఇంగ్లిష్ ల్యాబ్‌లు, సీబీఎస్ఈ విధానం అమలు, డిజిటల్ తరగతులకు శ్రీకారం, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, బైజూస్ కంటెంట్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. ఇవన్నీ మంచి ఫలితాలనిస్తుండటంతో పలు రాష్ట్రాల ప్రభుత్వ బృందాలు ఈ కార్యక్రమాలపై అధ్యయనం చేశాయి. ఉత్తరప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో వీటి అమలుకు శ్రీకారం చుట్టాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు?నేడు కింద నీటి వసతితో కూడిన మరుగుదొడ్లు, మంచినీరు, మేజర్, మైనర్ మరమ్మతులు, విద్యుత్తు, ఫ్యాన్లు, డ్యూయెల్ డెస్కులు, బెంచీలు, కుర్చీలు, బీరువాలు, టేబుళ్లు, గ్రీన్ చాక్ బోర్డులు, పాఠశాల మొత్తానికి పెయింటింగ్, ఇంగ్లిష్, ల్యాబ్, కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా అన్ని హైస్కూళ్లలో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటవుతున్నాయి. 4 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి తెస్తున్నారు. 8వ తరగతికి వచ్చే విద్యార్థులందరికీ ట్యాబ్‌లు అందిస్తున్నారు.ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థ బైజూస్ సహకారంతో అత్యుత్తమ పాఠ్యాంశాలతో కూడిన డిజిటల్ కంటెంట్ అందిస్తున్నారు. రూ.36,843 విలువైన ట్యాబ్, కంటెంట్‌ను ప్రతి విద్యార్థికి ఉచితంగా అందిస్తున్నారు. పదో తరగతి వరకు విద్యార్థులకు ఈ కంటెంట్ అందుతుంది. జగనన్న విద్యాకానుక కింద బైలింగ్యువల్ టెక్ట్స్ బుక్స్, వర్కు బుక్కులు, బ్యాగు, 3 జతల యూనిఫారం, షూ, సాక్సులతోపాటు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను కూడా ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలపరిమితితో 14,500కు పైగా పీఎం శ్రీ స్కూళ్లను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించగా రాష్ట్రంలో మాత్రం నాడు ? నేడు ద్వారా శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. నాడు?నేడు తొలిదశ కింద 15,715 స్కూళ్లలో సదుపాయాలను కల్పించగా గతేడాది ఆగస్టు 16న ముఖ్యమంత్రి జగన్ వీటిని జాతికి అంకితం చేశారు. రెండో విడత నాడు ? నేడు కూడా మొదలైంది.ప్రభుత్వ స్కూళ్లతో పాటు జూనియర్ కాలేజీలు, హాస్టళ్లు, భవిత కేంద్రాలు, జిల్లా విద్యాబోధనా శిక్షణ కళాశాలల (డైట్స్)లతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెస్తున్న శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లనూ నాడు?నేడులోకి చేర్చింది. తొలివిడతతో కలిపి మొత్తం 61,661 విద్యాసంస్థల్లో పది రకాల సదుపాయాలను సమకూరుస్తున్నారు.

## అధికార పార్టీలో రాజకీయ సెగలు

ఒంగోలు, సెప్టెంబర్ 8, అధికారపార్టీ ఎమ్మెల్యేకు నియోజకవర్గంలో ఇంటిపోరు మొదలైందా? మొన్నటి వరకు ద్వితీయశ్రేణి నేతలతో పొసగలేదా? టికెట్ ఆశిస్తున్న మరో నాయకుడి తీరు టెన్షన్ పెడుతోందా? ఎమ్మెల్యేకు పోటీగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడుతున్నారా? పార్టీ కొత్త బాధ్యతలు అప్పగించినా ఎమ్మెల్యేకు నిద్ర కరువైందా?బుర్రా మధుసూదన్ యాదవ్. ప్రకాశం జిల్లా కనిగిరి ఎమ్మెల్యే. ఇదే నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత సత్యనారాయణరెడ్డి.. ప్రస్తుతం రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్. ఈ ఇద్దరు అధికార పార్టీ నాయకుల మధ్యే రాజకీయం వేడి సెగలు రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని మధుసూదన్ యాదవ్ చూస్తుంటే.. ఈ దఫా లోకల్ లీడర్‌కే ఛాన్స్ ఇవ్వాలని సత్యానారాయణరెడ్డి కొత్త పల్లవి అందుకున్నారు. దీంతో వైసీపీ శిబిరంలో కొత్త సమీకరణాలు.. పార్టీ పెద్దలు తీసుకునే నిర్ణయంపై ఆసక్తి పెరుగుతోంది. బుర్రా మధుసూదన్ యాదవ్ 2014లోనూ ఇదే కనిగిరిలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మాత్రం గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. వాస్తవానికి ఆయన సొంతూరు కొండెపి నియోజకవర్గంలోని టంగుటూరు మండలంలో ఉంది. ఈ అంశాన్నే సొంతపార్టీలోని ఎమ్మెల్యే వైరివర్గం చర్చకు పెడుతోంది. లోకల్.. నాన్ లోకల్ అని రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోంది. ఈ వర్గపోరు రెండు శిబిరాల మధ్య కొత్త పుంతలు తొక్కుతోంది కూడా. ప్రస్తుతం గణేష్ నవరాత్రి వేడుకలు వీరి మధ్య రాజకీయ వేడుకలుగా మారిపోయాయి. ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్‌తోపాటు సత్యనారాయణరెడ్డి కూడా పోటాపోటీగా ఉత్సవాలకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో తానే పోటీ చేస్తానని ఓపెన్‌గానే కామెంట్స్ చేస్తున్నారట సత్యనారాయణరెడ్డి.ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ వైసీపీ జిల్లా అధ్యక్షుడిగానూ ఉన్నారు. యుఆ బోర్డు సభ్యుడు కూడా. అధిష్ఠానం దృష్టిలో ఉన్నప్పటికీ.. కనిగిరి వైసీపీలో క్రమేపీ పెరుగుతున్న వ్యతిరేకతే కొత్త చర్చకు ఆస్కారం కల్పిస్తోంది. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదట్లో సొంత సామాజికవర్గానికి పెద్దపీట వేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అయినప్పటికీ ఆయన సామాజికవర్గానికి చెందిన ఓ జడ్పీటీసీ కొందరితో కలిసి వేరు కుంపటి పెట్టుకున్నారు. జిల్లా వైసీపీ నేతలతో టచ్‌లో ఉండి ఆ జడ్పీటీసీ కనిగిరిలో రాజకీయాలు చేస్తున్నారట. ఇప్పుడు రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ సత్యనారాయణరెడ్డి వంతు వచ్చింది. ఎమ్మెల్యేపై అసంతృప్తితో ఉన్న వైసీపీ నేతలు, శ్రేణులతో టచ్‌లోకి వెళ్తున్నారట.తనకు మద్దతిచ్చే పార్టీ నేతలతో కలిసి కనిగిరిలో సత్యనారాయణరెడ్డి పర్యటనలు చేయడం వైసీపీలో చర్చగా మారింది. నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన వినాయక మండపాల నుంచి ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్‌కు, సత్యనారాయణరెడ్డికి ఆహ్వానాలు వెళ్లాయట. ఆ పిలుపులు అందుకుని.. మందీమార్బలంతో మండపాల దగ్గరకు వెళ్తున్నారు. పోటాపోటీగా నినాదాలు హోరెత్తిపోతున్నాయి. వచ్చే ఎన్నికల్లో కనిగిరి వైసీపీ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యేకే దక్కుతుందో.. లోకల్ నినాదం వర్కవుట్ అయ్యి సత్యనారాయణరెడ్డికి ఛాన్స్ ఇస్తారో కానీ.. స్థానిక రాజకీయం మాత్రం సెగలు రేపుతోంది. పరిస్థితులను అనుకూలంగా మలుచుకునేందుకు బుర్రకు బుర్రా పదును పెడతారో లేదో అనే చర్చ ఉంది.

# మంత్రులపై సీఎం ఆగ్రహం

విజయవాడ, సెప్టెంబర్ 8, సొంత పార్టీలోనే తనకు మద్దతు కరవైందని జగన్ భావిస్తున్నారా? అంటే ఆయన మాటలను బట్టి చూస్తే ఔననే అనాల్సి వస్తున్నది.కేబినెట్ లో ఏం చర్చించారు. ఏం నిర్ణయాలు తీసుకున్నారు అన్నది పక్కన పెడితే.. కేబినెట్ భేటీ తరువాత జగన్ తన మంత్రి వర్గ సహచరులతో మాట్లాడిన మాటలు ఆయన ఎంత ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారన్నది తేటతెల్లం చేసిందిమంత్రులపై ఏపీ ముఖ్యమంత్రి జగన్ సీరియస్ అయినట్లు తెలిసింది. తేడా వస్తే ఇద్దరు, ముగ్గురిని మంత్రివర్గం నుంచి తప్పించడానికి కూడా వెనకాడనని చెప్పారు. తన వద్ద అందరి పనితీరు నివేదికలు ఉన్నాయని జగన్ తెలిపినట్లు తెలిసింది. మంత్రి వర్గ సమావేశంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ప్రభుత్వంపై విపక్షం నుంచి ఆరోపణలు వస్తున్నా ఎవరు స్పందించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. రెండు నెలలు సమయమిస్తున్నానని, ఈలోపు పనితీరు మార్చుకోకుంటే మంత్రి వర్గం నుంచి తప్పిస్తానని వార్నింగ్ ఇచ్చారని తెలిసింది..కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు ఎవరూ తనకు మద్దతుగా నిలవడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో తన సతీమణి భారతిపై తెలుగుదేశం నాయకులు ఆరోపణలు చేస్తున్నా మంత్రులు, ఎమ్మెల్యేలూ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన అసహనం, ఆవేదన వ్యక్తం చేశారు. తన సతీమణిపై విపక్ష నేతల ఆరోపణలను ఎవరూ దీటుగా ఖండించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విపక్ష విమర్శలకు ఎప్పటికప్పుడు దీటుగా బదులివ్వాలని విస్పష్ట ఆదేశాలిచ్చారు. అలా చేయని మంత్రులను మార్చేస్తాను, ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికలలో పార్టీ టికెట్ ఇవ్వనని హెచ్చరించారు. కేబినెట్ సమావేశం తరువాత మంత్రులతో మాట్లాడిన జగన్ ప్రధానంగా తన సతీమణి భారతిపై లిక్కర్ స్కాం విషయంలో విపక్షాలు చేసిన ఆరోపణలనే ప్రధానంగా ప్రస్తావించారు.తెలుగుదేశం విమర్శలను, ఆరోపణలను తిప్పి కొట్టే విషయంలో ఎవరూ సరిగా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షంతో తానొక్కడినే పోరాడుతున్నాననీ, ఎవరూ పట్టించుకోవడం లేదనీ నిష్టూరమాడారు. ఇక ముందు ఇలా జరిగితే సహించనని వార్నింగ్ కూడా ఇచ్చారు. మంత్రులను మార్చేయడానికి కూడా వెనుకాడనని విస్పష్ట హెచ్చరిక చేశారు. ఒక్క విపక్షంపైనే కాదు.. వైసీపీ ప్రభుత్వానికీ, పార్టీకి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించే మీడియా మీద కూడా ఎదురుదాడికి దిగాలని స్వయంగా జగన్ తన కేబినెట్ సహచరులకు పిలుపు నిచ్చారు.జగన్ మంత్రులకు తీసుకున్న క్లాస్ ప్రభావమో ఏమో కానీ ముఖ్యమంత్రి సతీమణిపై విమర్శలేమిటంటూ బొత్స మీడియా ముందు విపక్షాలపై విమర్శలు చేశారు. అయినా జగన్ క్లాస్ తీసుకున్నారని కాదు కానీ ఇటీవలి కాలంలో వైసీపీ నేతలు చాలా వరకూ సైలెంటైపోయారని పరిశీలకులు సైతం అంటున్నారు. ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉండటం, ఆఖరికి జగన్ సభలకు కూడా జనం హాజరు తక్కువైపోవడం ఆ వచ్చిన వారిలో కూడా చాలా మంది జగన్ ప్రసంగం మధ్యలోనే లేచి వెళ్లిపోవడం వంటి సంఘటనలతో వైసీపీ నేతలు చాలా వరకూ సైలెంట్ అయిపోయారు.మరీ ముఖ్యంగా గడపగడపకూ మన ప్రభుత్వంలో ఎదురైన నిరసన సెగలకు మంత్రులు కూడా చాలా వరకూ విపక్షంపై విమర్శల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడుతున్న పరిస్థితి. అదీ కాక జగన్ దృష్టిలో పడాలంటే మామూలుగా విపక్ష నేతలను విమర్శిస్తే సరిపోదు. విమర్శల తీవ్రత బూతుల స్థాయిలో ఉండాలి. అందుకు ప్రస్తుత పరిస్థితుల్లో మంత్రులు కానీ ఎమ్మెల్యేలు కానీ సిద్ధంగా లేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలోనే జగన్ మంత్రి వర్గ సహచరులతో భేటీలో అసహనం వ్యక్తం చేశారు. వాస్తవానికి పోతుల సునీత లాంటి వాళ్లు.. చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులను బండబూతులు తిడుతూ ప్రెస్ మీట్లు పెట్టినా వాటిని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు.ఇక మహిళా మంత్రులు రోజా, అనిత, విడదల రజనీ లాంటి వాళ్లు జగన్ సతీమణి భారతిపై విపక్షం విమర్శలపై పెద్దగా స్పందించలేదు. పెద్దగా స్పందించలేదు. ఇక అనిత విదేశీ టూర్‌లో ఉన్నారు. వారిరువురిలో రోజా అయితే కేబినెట్ మీటింగ్ సమయానికి వచ్చారు. విడదల రజనీ విషయానికి వస్తే సోషల్ మీడియాలో తన గురించి ప్రచారం చేసుకోవడం మినహా టీడీపీపై విమర్శలు చేయడానికి అస్సలు ముందుకు రారని వైసీపీ శ్రేణులే అంటున్నాయి.

# బొబ్బిలి కోట ఎవరిది

విజయనగరం, సెప్టెంబర్ 8, బ్బిలి నియోజకవర్గంలో రాజులకు ఉన్న ప్రాముఖ్యత మరెవ్వరికీ ఉండదు. వారిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు వినిపించవు. తమ ఆస్తులను ప్రజల కోసం పోగొట్టుకున్న కుటుంబాలు కావడంతో బొబ్బిలి రాజులపట్ల ఆ ప్రాంతంలో సానుకూలత ఉందనే చెప్పాలి. బొబ్బిలి రాజుల వారసత్వంలో కొత్త తరం వచ్చిన తర్వాత బొబ్బిలి బ్రదర్స్ ఎక్కువగా చెన్నై, విశాఖపట్నం నగరాలకే పరిమితమయ్యారు. ఎప్పుడైనా అకేషన్ లకు తప్పించి బొబ్బిలి వచ్చే వారు కారు. అయినా ఆ కుటుంబం అంటే ప్రజలకు గౌరవం. భక్తి కూడా. అందుకే 2004 ఎన్నికల్లో బొబ్బిలి రాజులు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తరుపున సుజయ కృష్ణ రంగారావు పోటీ చేసి ఘన విజయం సాధించారు. 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సుజయ కృష్ణ రంగారావు విజయం సాధించి హ్యాట్రిక్ విక్టరీని కొట్టారు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడంతో ఆయన వైసీపీ నుంచి టీడీపీలోకి జంప్ అయ్యారు. చంద్రబాబు మంత్రి వర్గంలో మంత్రిగానూ పనిచేశారు. అయితే 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సుజయ కృష్ణ రంగారావు దాదాపు ఎనిమిది వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. వైసీపీ అభ్యర్థిశంబంగిచిన అప్పలనాయుడు పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. . 2019 ఎన్నికలలో వైసీపీ అధికారంలోకి రావడంతో రాజకీయంగా సుజయ కృష్ణ రంగారావు చాలా వరకు వెనక్కు తగ్గారు. ఆయన బొబ్బిలిలో కూడా పెద్దగా కనిపించడం లేదు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. టీడీపీ ఇన్ ఛార్జిగా ఉన్న సమయంలోనూ ఆయన పార్టీని పెద్దగా పట్టించుకోలేదు. ఎక్కువ సమయం విశాఖలోనే గడుపుతున్నారు. ఇది గమనించిన పార్టీ అధినాయకత్వం ఇన్‌ఛార్జి పదవి నుంచి సుజయ కృష్ణ రంగారావును తప్పించింది. ఆయన స్థానంలో సుజయ సోదరుడు బేబినాయనకు అప్పగించింది. బేబినాయన దూకుడుతో వ్యవహరిస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ఊపు తెస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ టిక్కెట్ బేబినాయనకే ఇవ్వాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయించినట్లు తెలిసింది. సుజయ కృష్ణ రంగారావు రాజకీయాలకు దూరంగా ఉండేందుకే డిసైడ్ అయినట్లుంది. అందుకే సోదరుడు బేబినాయనను రాజకీయంగా ప్రోత్సహిస్తున్నారని తెలిసింది. నియోజకవర్గంలో బేబినాయన అన్నా కాంటిన్లు వంటివి ఏర్పాటు చేసి ప్రజలకు దగ్గరగా ఉంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలోనూ బొబ్బిలిలో టీడీపీ అత్యధిక స్థానాలను సాధించడం వెనక బేబినాయన కృషి ఉంది. అందుకే సుజయ కృష్ణ రంగారావు పూర్తిగా బొబ్బిలి రాజకీయాల నుంచి తప్పుకున్నట్లేనని అంటున్నారు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యేపై కొంత వ్యతిరేకత ఉండటంతో వచ్చే ఎన్నికల్లో తిరిగి బొబ్బిలి రాజులకే జనం జై కొడతారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# అన్న క్యాంటీన్లపై కినుక ఎందుకు

గుంటూరు, సెప్టెంబర్ 8,నిరుపేద అన్నార్తులకు అతి తక్కువ ధరకే పట్టెడన్నం పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ లో అన్న క్యాంటీన్లు ఏర్పాటయ్యాయి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ సీఎం.. అన్న అని అందరూ పిలుచుకునే ఎన్టీ రామారావు పేరు మీద టీడీపీ ప్రభుత్వం ఈ క్యాంటీన్లను ఏపీ వ్యాప్తంగా ఏర్పాటు చేసింది. అన్నా క్యాంటీన్ల కోసం అక్షయపాత్ర అనే స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్లు సక్రమంగా నడిచాయి. వేలాది మందికి ప్రతిరోజూ ఇంత అన్నం ముద్ద దొరికేది. అయితే.. అన్నా క్యాంటీన్లు అంటేనే వైసీపీ నేతల్లో వణుకు వచ్చేస్తోంది. టీడీపీ నేతలు ఎక్కడ అన్నా క్యాంటీన్ ప్రారంభించేందుకు సిద్ధమైనా వైసీపీ శ్రేణులు దాడులు, విధ్వంసాలకు దిగుతున్నారు. 2019 ఎన్నికల తర్వాత ఏపీలో ఏర్పడ్డ వైసీపీ సర్కార్ అన్న క్యాంటీన్లను పట్టించుకోలేదు. దాంతో అన్నా క్యాంటీన్లను కొనసాగించాలనే డిమాండ్ అన్నార్తుల నుంచి గట్టిగా వినిపించింది. కానీ.. ప్రతిపక్షంలోకి వచ్చిన టీడీపీ ముద్ర ఈ క్యాంటీన్లపై ఉండడంతో జగన్ రెడ్డి సర్కార్ ఏ మాత్రం సహించలేకపోయింది. నిరుపేదల డిమాండ్ ఎక్కువైన క్రమంలో అన్నా క్యాంటీన్ల పేరు రాజన్న క్యాంటీన్లుగా మార్చేసి నడిపించాలని భావించింది. ఆ వెంటనే అన్న క్యాంటీన్ భవనాల రంగులు కూడా మార్చి, కొన్నాళ్ల తర్వాత వాటిని నిర్వహిస్తామని కాలయాపన చేసింది. ఆ తర్వాత క్యాంటీన్ల ఊసే లేకుండా వైసీపీ సర్కార్ చేసింది. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజన్న క్యాంటీన్ పేరుతో కొన్నాళ్లు అన్నదానం నిర్వహించారు. పేదల కడుపు నింపే ఆ క్యాంటీన్ అతీ గతీ ఏమైందో ఎవ్వరికీ తెలియదు.ఏపీలోని నిరుపేదల ఆకలి తీర్చేందుకు వైసీపీ సర్కార్ కు ఏమాత్రం ఇష్టం లేదని గ్రహించిన ప్రతిపక్ష టీడీపీ నేతలే స్వయంగా రంగంలోకి దిగారు. పలు చోట్ల సొంత నిధులతో అన్న క్యాంటీన్లను ప్రారంభించేందుకు యత్నించారు. ఈ క్రమంలో మంగళగిరిలో అన్నా క్యాంటీన్ ప్రారంభించేందుకు టీడీపీ నేతలు రెడీ అయితే.. వైసీపీ శ్రేణులు, పోలీసులు ఆ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఆ తదుపరి చంద్రబాబు నాయుడి సొంత నియోజకవర్గం కుప్పంలో అన్న క్యాంటీన్ ప్రారంభించే సమయానికి వైసీపీ నేతలు, శ్రేణులు విధ్వంసం సృష్టించాయి. అక్కడితో ఆగకుండా అన్న క్యాంటీన్ ను ప్రారంభించేందుకు వెళ్లిన చంద్రబాబుపై దాడికి యత్నించే దాకా పరిస్థితి వెళ్లింది. గుంటూరు జిల్లా తెనాలిలో మాజీ మంత్రి, టీడీపీ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ వద్దకు ఆకలితో వచ్చిన నిరుపేదలపై ఆడా మగా తేడా లేకుండా పోలీసులు లాఠీలు ఝుళిపించడం విమర్శలకు దారితీసింది. పేదలకు అన్నదానం చేసేందుకు వచ్చే టీడీపీ నేతలు, కార్యకర్తలను ఇనుప ముళ్ల కంచెల, బారికేడ్లతో అడ్డుకున్నారు. ట్రాఫిక్ సాకు చూపించి దొరికిన వారిని దొరికినట్లు చితకబాదేశారు. ఆహార పదార్థాలను బూటు కాళ్లతో ఇష్టం వచ్చినట్లు తొక్కేశారు. తెనాలి మార్కెట్ సెంటర్ ను పోలీసులు రణరంగంలా మార్చేశారు.ఏపీలో ఎక్కడ అన్న క్యాంటీన్ ప్రారంభం అవుతున్నా.. లేక ఇప్పటికే నడుస్తున్న చోట్ల వైసీపీ నేతలు, పోలీసులు దౌర్జన్యకాండ జరిగిపోతూనే ఉంది. టీడీపీ నేతలను అరెస్టులు చేయించడం, కేసులు పెట్టించడం లాంటివి జనంలో పెద్ద ఎత్తున చర్చకు వస్తున్నాయి. పేదల పక్షాన టీడీపీ నేతలు నిలబడుతుంటే.. వైసీపీలో రోజు రోజుకూ ఆందోళన పెరిగిపోతోందంటున్నారు. అన్న క్యాంటీన్ల కోసం వేసిన పందిళ్లను, ఫ్లెక్సీలను తొలగిస్తోంది. అన్న క్యాంటీన్లు నడిస్తే.. టీడీపీ పట్ల ప్రజల్లో సింపతీ పెరిగిపోతుందనే వణుకు వైసీపీలో వచ్చేస్తోంది. అన్నా క్యాంటీన్లకు క్యూలు కట్టి మరీ నిరుపేదలు అన్నం కోసం పోటెత్తి వస్తుంటే.. చూసి తట్టుకోలేక వైసీపీ నేతలు ఇలా దారుణాలు, దౌర్జన్యకాండకు దిగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అన్న క్యాంటీన్లు ఒక విధంగా టీడీపీకి ప్లస్ పాయింట్ గా మారితే.. వైసీపీకి పెద్ద మైనస్ పాయింట్ అవుతున్నాయనే వాస్తవం అధికార పార్టీ అస్సలు సహించలేకపోతోందంటున్నారు. అన్న క్యాంటీన్లు విజయవంతంగా నడవడం ఇష్టం లేకే ఇలా ఎక్కడికక్కడ వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే.. నందమూరి నటసింహం, టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ తన సొంత నిధులతో హిందూపురం నియోజకవర్గంలో 2 రూపాయలకే నిరుపేదలకు చికెన్, గుడ్డుతో కూడిన ప్రత్యే మాంసాహార భోజనాన్ని కడుపు నిండా పెడుతున్న అన్న క్యాంటీన్ 100 రోజులగా నిరాటంకంగా సాగుతుండటం పూర్తిచేసుకోవడం కొసమెరుపు.

## పని వద్ద అధికారులు ఉంటేనే చెత్త సేకరణ

### లేకుంటే రహదారుల పైనే చెత్త కుప్పలు



నంద్యాల పారిశుధ్య కార్మికులు సక్రమంగా పని చేస్తున్నారా లేదా అనే దానిపై పట్టణంలో తెలవారకమునుపే వార్డుల్లో దర్శనం ఇస్తున్న అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. గురువారం ఉదయం వర్షం పడుతున్నా స్వంత స్కూటర్ పై . ఉదయం మున్సిపల్ కార్మికుల హాజరు పట్టిని పరిశీలించారు. మొక్కల పెంపకం పై అక్కడ ఉన్న సిబ్బంది కి తగు సూచనలు చేశారు. అనంతరం సంజీవనగర్ . యస్ బి ఐ. కాలనీ యందు వర్షా ప్రబావం వల్ల మురుగునీరు బయటకు రాకుండా తగు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ వాహనం లేక మిగతా వార్డుల్లో అసిస్టెంట్ కమిషనర్ పర్యటించక పోక పోవడంతో పారిశుధ్య కార్మికులు సరిగ్గా పనిచేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్ల మీదే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి . గతంలో మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణ. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ పోటాపోటీగా వార్డుల్లో పర్యటించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చేవారని సిబ్బంది కూడా అలర్టు గా ఉంటు పనులు సక్రమంగా చేసే వారని పలువురు అంటున్నారు . నంద్యాల పట్టణంలో చెత్త పన్ను 80 శాతం దాకా వసూలు చేసే వారని గత . రెండు నెలల నుంచి చెత్త పన్ను వసులు 30 శాతానికి దిగ జారింది. కింద స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చే వారే కరువయ్యారని పలువురు అంటున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం రెండు నెలల నుంచి స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు. దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై చెత్తపైపైన చేస్తున్న పారిశుధ్య పనులు ఎటుచూసినా చెత్త. వ్యర్థాలుకుప్పలుగా పేరుకుపోయాయి. వీటికారణంగా జనావాసాల్లోఅపరిశుభ్రత తాండవిస్తోం ది. చాలా ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు సేకరించిన చెత్త. వ్యర్థాలను ప్రధాన కూడళ్లలో వేస్తున్నారు. ఇక్కడి నుంచి వాహనాల్లో తరలించాల్సి ప్రక్రియ సకాలంలో జరగడం లేదు.ఫలితంగా దోమల అధికమవుతోందని ప్రజలు వాపోతున్నారు. శానిటేషన్ సిబ్బంది చెత్త పన్ను వసూలు సరిగ్గా చేయలేదని రెండు రోజుల జీతం కోత విధిస్తున్నారు . ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో పనిచేస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.

## కమాన్ పూర్ కు చేరుకున్న స్వరాజ పాదయాత్ర

కమాన్ పూర్ తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపన ధ్యేయంగా కొనసాగుతున్న పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర బుధవారం రాత్రి పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా డిఎస్ పి (దళిత శక్తి ప్రోగ్రాం) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ స్థానిక అంబేద్కర్ చౌక్ లో డిఎస్పీ జెండా దిమ్మె స్వరాజ్య పాదయాత్ర శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 10% లేని అగ్రవర్ణాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ, ఎస్టీలు అధికారంలోకి రావాలని అందుకోసమే స్వరాజ్య పాదయాత్రను చేపట్టినట్లుగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం బలిపీఠం ఎక్కింది బీసీ ఎస్సీ ఎస్టీలైతే అధికారం పొందింది అగ్ర కులాలైన రెడ్డి వెలమలని ఆరోపించారు. కార్యక్రమంలో డి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మణ్, శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు గణేష్, కుమార్, సర్పంచ్ నీలం సరిత, రామచంద్రన్ గౌడ్, గాండ్ల మోహన్, శంకర్, కుమార్, ఎంపీటీసీ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## చీడ నివారణపై రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు

బద్వేలు బద్వేలు మండల పరిధిలోని అనంతరాజపు రం మరియు తిరువెంగలపురం ఆర్ బి కె లలో జిల్లా వనరుల కేంద్ర, ఊటుకూరు కడప నుండి .రామలక్ష్మి దేవి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త, జిల్లా సాంకేతిక యాజమాన్య సంస్థ డీపీడి పద్మలత ,బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు, నాగరాజ, వ్యవసాయ అధికారి . చంద్రమోహన్ రెడ్డి , ఆర్ బి కే గ్రామ వ్యవసాయ సహాయకులు . శిద్దారెడ్డి,. ఓబయ్య పాల్గొని వరి పొలాలను పరిశీలించి వరిలో ఆశించే చీడ పీడలు, నివారణ చర్యలను వివరించారు.అలాగే ప్రభుత్వం పథకాలు, ఈ క్రాప్ బుకింగ్ వంటి అంశాలను వివరించారు..వరి లో కాండం తొలు చు పురుగు, అకు ముడుత ఆశించడం జరిగింది.. తక్షణం నివారణ చర్యలు చేపట్టాలి..ప్రస్తుతం అవసరమయ్యే యూరియా, పొటాష్ వంటి ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుంది.. ఈ క్రాప్ బుకింగ్ సెప్టెంబర్ 10 తేదిలోపు పంట సాగు చేసిన ప్రతి రైతు చేయించుకోవాలి.. ఆర్ బి కేసేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

## ఆన్లైన్ ఆప్ వేధింపులకు భార్య భర్తలు మృతి

రాజమండ్రి రాజమండ్రి ఆనందనగర్ పేపర్ మిల్లు వద్ద నివాసముంటున్న కోటిపల్లి దుర్గారావు లక్ష్మి దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. గతంలో దుర్గారావు ఆన్లైన్ యాప్ లో 50,000 లోన్ తీసుకున్నాడు. లోన్ సమయానికి కట్టలేకపోవడం తో యాప్ నిర్వాహకులు బెదిరింపులకు దిగారు. లోన్ కట్టకపోతే మీ ఫేస్ మార్ఫింగ్ చేసి న్యూడ్ ఫోటోలు ఆన్లైన్లో పెడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. మనస్థాపం చెందిన భార్యాభర్తలిద్దరూ సాయి కృష్ణ రివ్యూ లాడ్జిలో పురుగులు ముందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుల సొంత ఊరు రాజువమ్మంగి మండలం లబ్బర్తి గ్రామం. ఐదేళ్లుగా రాజమండ్రిలో దుర్గారావు నివాసు ఉంటూ పెయింటర్ గా పనిచేస్తున్నాడు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాజెక్టులకు జలకళ

అనంతపురం భారీగా కురుస్తున్న వర్షా లతో ప్రాజెక్టులన్నీ నీటి కుండల్లా దర్శనమిస్తున్నాయి.ఎగువ ప్రాజెక్టుల కు నీటి మట్టం పెరగడంతో దిగువ ప్రాజెక్టు నీటి ప్రవాహం పెరుగుతోంది. ఎన్నడూ లేనివిధంగా రోజురోజుకూ అనంతపురం జిల్లా భైరవానితిప్ప ప్రాజెక్టుకు వరద పెరుగుతోంది. రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు పైభాగాన ఉన్న వాణి విలాస్ సాగర్ జలాశయం నిండుకుండలా ఉంది. దాని నీటి నిల్వ సామర్థ్యం 135 అడుగులు కాగా.. 133కు చేరడంతో మరువ పారుతోంది.దీంతో జలాశయం నుంచి కిందకు నీటిని వదిలారు. ఫలితంగా ఒక్కసారిగా బీటీపీలోకి 60వేల క్యూసెక్కుల వరద చేరింది. బీటీపి ప్రాజెక్టుకు దిగువన వున్న లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా వుండాలని తెలియజేసిన మంత్రి ఉషాశ్రీచరణ్ సూచించారు.

## అన్న క్యాంటీన్లు నిర్వహించి తీరుతాం

కళ్యాణదుర్గం ఎన్ని అడ్డంకులు సృష్టిం చినా అనంతపురం జిల్లా కళ్యాణదు ర్గంలో క్యాంటీన్లను నిర్వహిస్తామని కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు స్పష్టం చేశారు.పార్టీ అధి నేత చంద్రబాబు నాయుడు సూచన మేరకు అన్ని మండల కేంద్రాల్లో ఒక్క రోజు అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్ర మానికి ప్రభుత్వం నుంచి ఎన్ని అడ్డంకులు ఎదురైనా నిర్వహించి తీరుతా మని ఆయన స్పష్టం చేశారు. పేదలకు అన్నం పెడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా నిర్వహిస్తున్నట్లు ఉమామ హేశ్వర నాయుడు తెలిపారు.

## పశ్చిమ కోబ్బరికి కష్టాలు



భీమవరం, సెప్టెంబర్ 8, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కొబ్బరి మార్కెట్ పుంజుకుంటున్న సమయంలో తమిళనాడు, కేరళ కొబ్బరి అందుబాటులోకి వచ్చింది. దీంతో జిల్లా నుంచి ఎగుమతులు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఇక్కడి నుంచి తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, చత్తీస్‌గఢ్ ప్రాంతాలకు పెద్ద ఎత్తున కొబ్బరికాయలు ఎగుమతి చేస్తుంటారు. ఉమ్మడి జిల్లాలో ఏలూరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం వద్ద రెడ్డిసీమ, కోరుమామిడి, చింతలపూడి, ద్వార కాతిరుమల, దేవరపల్లి, పెదవేగి, కొవ్వూరు, నల్లజర్ల, గోపాలపురం, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, పాలకొల్లు, మొగల్తూరు, పేరుపాలెం ప్రాంతాల్లో కొబ్బరి సాగు ఎక్కువగా ఉంది. సీజన్‌లో రోజుకు 100 లారీల వరకు కొబ్బరి ఎగుమతి చేస్తారు. శ్రావణమాసం సందర్భంగా కొద్దిరోజుల ముందు వరకూ ఎగుమతులు బాగున్నా.. ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయి. చిన్నలారీలో సుమారు 20 వేలు, పెద్ద లారీలో 30 వేల వరకు కాయలను లోడు చేస్తుంటారు. ప్రస్తుతం జిల్లా నుంచి సుమారు 30 లారీల పంట ఎగుమతి అవుతోంది. ప్రస్తుతం పాత, కొత్త కాయల ధరలు తగ్గుముఖం పట్టాయి. తమిళనాడులో కొబ్బరి కాయల ధర రూ.7 నుంచి రూ.8 వరకు ఉండటంతో అక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు బాగున్నాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఒడిసా, హర్యానా రాష్ట్రా ల్లో సాధారణ రోజుల్లో కూడా కొబ్బరి కాయకు డిమాండ్ ఉంటుంది. జిల్లా నుంచి పీచు కాయ గుజరాత్‌కు ఎక్కువగా ఎగుమతి అవుతుంది. బెల్ట్ ఫోర్ పట్టా రకాన్ని మహారాష్ట్ర, గుజరాత్‌కు ఎగుమతి చేస్తుంటారు. కొబ్బరి ఎగుమతుల్లో రాష్ట్రంతో తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయి. లాక్‌డౌన్ సమయంలో ఆంధ్రా కొబ్బరి ఎగుమతి అధికంగా ఉండటంతో పాటు ధర రూ.15 వరకూ పలికింది. ఒక్కసారిగా తమిళనాడు, కేరళలో దిగుబడులు పెరగడంతో మన మార్కెట్‌లో ధరలు తగ్గాయి. పరిశోధనా కేంద్రాల సూచనలు ఆధారంగా ఇతర రాష్ట్రాల్లో రైతులు కొబ్బరి సాగుచేస్తున్నారు. తద్వారా నాణ్యమైన దిగుబడులు వస్తున్నాయి. మన రాష్ట్రంలో కోనసీమ జిల్లా అంబాజీపేటలో మినహా మరెక్కడా కొబ్బరి పరిశోధనా కేంద్రం లేకపోవడంతో రైతులకు సాగుపై సరైన అవగాహన లేకుండా పోయింది. జిల్లాలో గతంలో సుమారు 60 వేల ఎకరాల్లో కొబ్బరి సాగు చేసేవారు. ఆక్వా విస్తీర్ణం పెరుగుతుండటంతో ప్రస్తుతం సుమారు 50 వేల ఎకరాల్లో కొబ్బరి సాగు ఉంది. ఆక్వా చెరువు గట్ల వెంబడి ఉన్న కొబ్బరి చెట్లకు నల్లి తెగులు సోకడంతో ఆశించిన దిగుబడులు రావడం లేదు. కొబ్బరి కాయపై మచ్చలు ఏర్పడటం, కాయ పరిమాణం తగ్గడంతో రైతులు లాభాలను అందుకోలేకపోతున్నారు.

## ఎమ్మెల్యే ,మంత్రుల జీతాలు పెంచారు

### విద్యార్థుల మెస్ చార్జీలు పెంచ లేదు

### పిడియస్ యు జిల్లా అధ్యక్షులు రఫీ ఆరోపణ



నంద్యాల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నాడు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి (పిడిఎస్ యు )ఆధ్వర్యంలో చలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే మంత్రులకు జీతాలు పెంచారు. విద్యార్థులకు మెస్ చార్జీలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు . రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని నేడు విస్మరించారని అన్నారు. హాస్టల్ విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలుగా అధికారంలో వచ్చినా కూడా ఇప్పటివరకు విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచలేదని ఆరోపించారు. విద్యార్థులు అరకొర వసతులతో అద్దె భవనాలలో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలాచోట్ల ప్రభుత్వ హాస్టళ్లకు పెచ్చులు ఊడిపోయిన పైకప్పుతో, ప్రహరీ గోడ లేక పందులు స్వైర విహారం చేయడంతో విద్యార్థులు విష జ్వరాన బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ ,కుక్,కమాటి ,వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు .కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు , రానున్న రోజుల్లో ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి ,నవీన్ ఉపాధ్యక్షులు కళ్యాణి ,నాని, రాజు, సహాయ కార్యదర్శిలు సాయి, రాజేష్, మనోహర్ ,వెంకటేషు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవీరులకు బీజేపీ నేతల నివాళులు

హనుమకొండ పరకాల పట్టణం లోని అమరధామంలో సెప్టెంబర్ 2 , 1947వ తేదీన జాతీయ పతాక ఆవిష్కరణలో భాగంగా నిజాం తూటాలకు బలైన అమరవీరులకు బీజేపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మరో జలియన్ వాల్ బాగ్ విధంగా సెప్టెంబర్ 2న నిజాం వ్యతిరేక పోరాటం జరిగిందని ఈ యొక్క చరిత్రని పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు నిజాం లొంగిపోయిన దినం ఈ ప్రాంతానికి స్వతంత్రం వచ్చిన దినం సెప్టెంబర్ 17 అధికారికంగా నిర్వహించాలన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి ఈరోజు కేవలం ఓటు బ్యాంకు కోసం అధికారం నిలబెట్టుకోవడం కోసం ఈ చర్యలకు పాల్పడుతుంది. దీన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ అమరవీరులకు సరైన గౌరవం దక్కాలంటే సెప్టెంబర్ 17 న కెసిఆర్ చేయకపోతే వచ్చేది బిజెపి ప్రభుత్వం లో తప్పకుండా అధికారికంగా చేస్తుందన్నారు.

## విద్యార్థులతో చిందేసిన జేసీ

అనంతపురం విద్యార్థులతో కలిసి జేసీ ప్రభాకర్ రెడ్డి చిందేసి మరోసారి వార్త ల్లో నిలిచారు.అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలో బధిరుల విద్యార్థుల పాఠశాలను సందర్శించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ విద్యార్థులతో మమేకమై ఆడారు.ప్రతీ ఏటా బధిరుల పాఠశా లలో భోజన సదుపాయం కల్పించ డాన్ని ఆనవాయితీగా పెట్టున్న ఆయన ... కరోనా కారణంగా గత కొన్నేళ్లుగా నిర్వహించలేదు.అయితే ఈ సారి విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా వారితో ముచ్చటించారు.విద్యార్థులతో కలసి భోజనం చేసిన అనంతరం డ్యాన్సులు చేసి అబ్బురపరిచారు.ఈ కార్యక్రమం లో శింగనమల నియోజకవర్గ నేత కేశవరెడ్డి ,జిల్లా టీడీపీ సీనియర్ నాయ కులు మాజీ జడ్పీటిసి రామలింగారెడ్డి, మండల కన్వీనర్ అశోక్ కుమార్, తదితర టీడీపీ నాయకులు హాజర య్యారు

## ఘనంగా ప్రపంచ అక్షరాశ్యత దినోత్సవం

డుంబ్రిగుడ ప్రతీ ఒక్కరు చదువు కొనే స్వేచ్ఛ ని ఇస్తే నిరక్షరాష్యత నిర్మూలన చేయవచ్చని, ఒక మొక్కకి స్వేచ్ఛని ఇస్తే పెరిగి పదిమందికి నీడను ఇస్తుందని, ఒక మనిషికి అక్షరం తోడు అయితే ఈ ప్రపంచం బాగు పడుతుందని అల్లూరి జిల్లా వైఎస్ఆర్ జిల్లా టీచర్స్ ఫెడరేషన్ ఆర్థిక కార్యదర్శి పి. విలియంకేరి అన్నారు. ప్రపంచ అక్షరాశ్యత దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో చాలా దేశాలు అభివృద్ధిలో వెనుక బడడానికి ప్రధాన కారణం నీ?రాక్షారాష్యత అని చెప్పవచ్చు. మహాత్మా గాంధీ చెప్పి నట్లు నిరక్ష్యరాశ్యత దేశానికీ తీరని కళంకం, ప్రపంచంలో అక్షరాశ్యతలో వెనుకబడిన దేశం భారతదేశం. దీని వలన మానవ అభివృద్ధి సూచిక లో మన దేశం వెనుకబడి పోయిందని, భారత దేశ సగటు అక్షరాశ్యత 74 శాతం కాగా మన రాష్ట్ర అక్షరాశ్యత సగటు 66 శాతం మాత్రమే, ముఖ్యంగా 50సంవత్సరాలు పై బడిన వారిలో అక్షరాశ్యత చాలా తక్కువగా ఉందని, ఎన్ని అక్షరాశ్యత ఉద్యమాలు, కార్యక్రమాలు చేపట్టినా వయోజనులలో అక్షరాశ్యత పెంచడంలో వెనుకబడే ఉన్నాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో అక్షరాశ్యత తక్కువగా ఉందని, తెలంగాణ రాష్ట్రము అనేక రంగాల్లో అగ్రగామిగా ఉన్నప్పటికీ అక్షరాశ్యతలో మాత్రం వెనుకబడి ఉందని, ప్రపంచ వ్యాప్తంగా అక్షరాశ్యత దినోత్సవం వేడుకలు అక్షరాశ్యత యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకొనుటకు సెప్టెంబర్ 8 వ తేదీన ఘనంగా జరుపుకుంటారు కాని గత సంవత్సరన్నర కాలంగా అక్షరాశ్యత కార్యాక్రమం కోవిడ్ -19 కారణంతో నిలిచిపోయాయని, ప్రపంచంలో చాలా దేశాలు అభివృద్ధిలో వెనుకబడడానికి ప్రధాన కారణం నీ?రక్షారాష్యాతేనని చెప్పవచ్చు. మహాత్మాగాంధీ చెప్పి నట్లు నీ?రక్షారాష్యత దేశానికీ తీరని కళంకం, అప్పట్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సాక్షర భారత్ కార్యాక్రమం లో కొంత ప్రయోజనం కలిగిందని, కాని సాక్షర భారత్ కార్యక్రమం మార్చి 2018 తో ముగిసింది. కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని తిరిగి పొడిగించలేదని, ఈ కార్యక్రమం అనంతరం ఎలాంటి అక్షరాశ్యత కార్యక్రమం తీసుకోవడం జరగలేదని, రాష్ట్రము లో సర్వే ద్వారా నిరక్ష రాస్యులను గుర్తించడం జరిగినా, అదే సమయంలో ఇనీలతిట-19 ఉప ద్రవం రావడం జరిగిందని, దీనితో అక్షరాశ్యత కార్యక్రమం నిలిచిపోయేందని కోవిడ్ -19 ఉపద్రవం తగ్గిన తరువాత అక్షరాశ్యత కార్యక్రమంలపై కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించవలసిన అవసరం ఉందని, ముఖ్యంగా మహిళల్లో నిరక్ష్యరాశ్యత ఎక్కువగా ఉందని, అందువల్ల మహిళలను పెద్ద సంఖ్యలో అక్షరాశ్యత కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలిసిన అవసరం ఉందన్నారు. విద్యావంతులైన ప్రతి ఒక్కరు స్వచ్చందంగా ముందుకు వచ్చి ఒక ఉద్యమం లా సంపూర్ణ అక్షరాశ్యత కార్యక్రమాల నందు భాగస్వామ్యంలు అయితే సంపూర్ణ అక్షరాశ్యత సాధించడం పెద్ద కష్టం కాదని, కాబట్టి ప్రతీ ఒక్కరు సంపూర్ణ అక్షరాశ్యత కార్యక్రమాలకు చేయూత ను అందించాలని అల్లూరి సీతా రామ రాజు జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఆర్థిక కార్యదర్శి పి. విలియంకేరి కోరారు.

# రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రకు సంఘీభావంగా ర్యాలీ




కర్నూలు సెప్టెంబరు 08 –: జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ దేశ సమగ్రత సౌభ్రాతృత్వం దేశ ఐక్యత కోసం, ఉగ్రవాద నిర్మూలన కోసం చేపడుతున్న భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సాగే పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ పాదయాత్రకు సంఘీభావంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు కాంగ్రెస్ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నియంత పాలన సాగిస్తూ దేశ సంపదను అంబానీ అదానీలకు దోచిపెడుతున్నారని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థాపించిన జాతీయ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని ముస్లిం మైనార్టీలు మరియు దళితులపై దాడులు జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ మోసం చేశారని రాహుల్ గాంధీ పాదయాత్రను చూసి మోదీ అమిత్ షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని దేశ ప్రజల ఐక్యత మహిళలు కూలీలు రైతులు రైతు కూలీలు కార్మికులు మొత్తానికి శ్రమజీవుల కష్టాలు తెలుసుకుని వారిని ఓదార్చి వారికి భరోసా కల్పించడానికి భారత్ జోడో యాత్ర నిన్న ఏడువ తేదీ రాహుల్ గాంధీ ప్రారంభించారని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువులను మరియు వంటగ్యాస్ సిలిండర్ ధరను అయిదువందలకే ఇస్తానని హామీ ఇచ్చారని వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి వంటగ్యాస్ సిలిండర్ ధరను అయిదు వందలకే ఇస్తారని రాహుల్ గాంధీ యాత్రను కర్నూలు జిల్లాలో అక్టోబర్ పదిహేడవ తేదీ నుంచి ఇరవై ఏడవ తేదీ వరకు కొనసాగుతుందని ప్రజలందరూ రాహుల్ గాంధీ కి సంఘీభావం తెలుపవలసిందిగా సుధాకర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ డీసీసీ ఉపాధ్యక్షుడు పెద్దారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిలు దామోదరం రాధాకృష్ణ, కె బాబురావు పీసీసీ అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కిసాన్ సెల్ అధ్యక్షుడు పోతుల శేఖర్ బీసీ సెల్ లాయరు మద్దిలేటి కాంగ్రెస్ నాయకులు వేంకటన్న సత్యనారాయణ గుప్త ఎస్సీ సెల్ డబ్ల్యు సత్యరాజు ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుంకన్న కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ ఎస్ ఈశ్వర్ ఖాజాహుసేన్ రాజేంద్రప్రసాద్ హరికుమార్ గోవిందు దేవదాసు మహిళా కాంగ్రెస్ యస్ ప్రమీల కె వెంకటలక్ష్మి ఆర్ మద్దమ్మ ఎల్లమ్మ నారాయణమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ చేసే భారత్ జోడో యాత్ర కు సంఘిబావంగా డోన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో పాదయాత్ర



డోన్ సెప్టెంబరు 08 –: నంద్యాల జిల్లా డోన్ పట్టణము లో రాహుల్ గాంధీ చేసే భారత్ జొడో యాత్ర కు మద్దతుగా డోన్ పట్టణములో కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజక వర్గ సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి,డిసిసి కార్యదర్శి యు.జనార్దన్ ల ఆధ్వర్యములో పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ పాల్గొన్నారు, ఈ యాత్ర శ్రీకృష్ణ దేవరాయల కట్ట దగ్గర నుంచి ప్రారంభమై. మహాత్మాగాంధీ విగ్రహానికి , కోట్ల విజయ భాస్కర్ రెడ్డి విగ్రహాలకు పూల మాల వేసి ప్రజలతో,అభి మానులతో ,చిరు వ్యాపారులతో,కూరగాయలు అమ్మే వారితో, వినియోగదారులతో,ఆర్టీసీ బస్ లో ప్రయాణికులతో మమేకం అవుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర ఉద్దేశ్యాన్ని,కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగడం జరిగింది . అనంతరం పాత బస్టాండ్ లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడ డం జరిగింది, దేశములో బిజెపి ప్రభుత్వం ,మతం,కులం,భాషపరంగా,ఆర్థిక పరంగా, ధనిక,పేద అనే రెండు వర్గాలుగా విడదీసి ప్రజలను రెచ్చగొట్టి దేశములో చిచ్చు పెట్టి వబ్బం గడుపుతున్నదని,బిజెపి అధికారంలో కి రావడానికి అనేక రకాల కల్ల బొల్లి హామీలు ఇచ్చి అధికారం చేపట్టి దేశాన్ని మోడీ మిత్రులైన ఇద్దరికి అప్పనంగా అప్పగిస్తూ ఆర్థిక అసమానతలు తెర లేపడని,అధికారంలో కి వచ్చాక ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడని,డీజిల్,పెట్రోల్,వంటగ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య పేద,మధ్య తరగతి ప్రజలను నడ్డి విరుస్తున్నదని,ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని మాట ఇచ్చి మోసం చేసారని, అలాంటి బిజెపికి రాష్ట్రంలో జగన్ పార్టీ ,తెలుగుదేశం పార్టీ మోడీ దగ్గర రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి మోసం చేస్తున్నారని , ఉద్యోగులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం లేని పోనీ నిబంధనలతో ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్ల పై అక్రమ కేసులను బనాయిస్తూ, బయభ్రాంతులకు గురిచేస్తూన్నది,కావున రాష్ట్రంలో వై సిపి ,టిడిపి,పవన్ పార్టీలను,దేశములో బిజెపి పార్టీలను వచ్చే సాధారణ ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ అధికారంలో కి వస్తే 500రూ"లకే వంట గ్యాస్ సిలిండర్, షరతులు లేకుండా 3లక్షల రూపాయాల రైతు రుణ మాఫీ ,రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ కు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజి,పోలవరం ప్రాజెక్టు ను పూర్తి చేయడం, రైల్వే జోన్ ఏర్పాటు మొదలైన విభజనచట్టములో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం,సీపీఎస్ రద్దు చేయడం జరుగుతుందని,కావున రాహుల్ గాంధీ

ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా పై మొదటి సంతకం

కేంద్రములో బిజెపిని,రాష్ట్రములో వై ఎస్ ఆర్ సిపి ని ఓడించడి

రాష్ట్రములో ఉద్యోగుల పై వేధింపులు మానుకోండి

కాంగ్రెస్ అధికారంలో కి వస్తే సీపీఎస్ రద్దు , రైతులకు రుణమాఫీ

-:డీసీసీ అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్

పాదయాత్రకు మద్దతు ప్రకటించిన వివిధ ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాలు

చేపట్టే జొడో యాత్ర లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, పాదయాత్రకు మద్దతు ప్రకటించిన వివిధ ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాలుడోన్ లో చేస్తున్న పాద యాత్ర కు బిసి సంక్షేమ సంగం రాష్ట్ర నాయకులు ఏ ఈ. నాగరాజు,బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకులు భాస్కర్,బిటిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శివన్న,ఎమ్ ఆర్ పి యెస్ నాయకులు సుంకన్న ,వెంకటేష్,చంద్ర,లు యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి,డిసిసి కార్యదర్శ ఉన్నిగొర్ల జనార్దన్, బిసి సెల్ రాష్ట్ర కన్వీనర్ యు.రామ భూపాల్ ,డోన్ పట్టణ అధ్యక్షుడు గోపినాథ రావు ,డోన్ పట్టణ ఉపాధ్యక్షుడు వై.శేఖర్ యాదవ్,ప్యాపిలి మండల అధ్యక్షులు సుబ్బ యాదవ్,ప్యాపిలి మండలం సీనియర్ నాయకులు శేషయ్య,వైస్ ప్రెసిడెంట్ సూర్య నారాయణ, ఎన్ యెస్ యు ఐ నాయకులు జనార్దన్,ప్రధానకార్యదర్శి మధు సుధన్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు మల్లికార్జున,జలదుర్గం సీనియర్ నాయకులు దివెన్న, కుల్లాయప్ప,గ్రామ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మహేంద్ర,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు,డోన్ కిసాన్ సెల్ అధ్యక్షులు షే క్షావలి,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లక్ష్మణ్,రామకృష్ణ,జి.శివ శంకర్,నరేంద్ర, దేవేంద్ర,కళ్యాణ్,మహేంద్ర,ప్రశాంత్,శివయ్య,రాజేష్, సుధాకర్,రాజు,గోపాల్, శివ,మహేష్,ఆకాష్,ఓంకార్,జలదుర్గం నాయకులు జి.రంగయ్య,నారాయణ స్వామి, రంగ స్వామి,తేజ,రామకృష్ణ,జి.శంకర్,కె. మధు,యెస్ .రాజు,యెస్.బాలు,గుంటా చంద్ర.తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా బుట్టా ఫౌండేషన్ ద్వార ఉచిత కంప్యూటర్ శిక్షణ , ఉద్యోగ అవకాశాలు




కర్నూలు సెప్టెంబరు 08 –: సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జూఖీఅఖ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ యం.పి. బుట్టా రేణుక , జిల్లాలోని నిరుద్యోగ యువతను దృష్టిలో వుంచుకొని ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడిన నిరుద్యోగ యువతకు తన వంతు సహాయంగా బుట్టా ఫౌండేషన్ ద్వారా నిరుపేద యువత కు ఉచిత కంప్యూటర్ శిక్షణ అవకాశాన్ని కల్పిస్తున్నారు. నేటి పోటి ప్రపంచంలో ఉద్యోగం సంపాదించాలంటే కంప్యూటర్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరం. వీటితో పాటు ఇంటర్వ్యూ ప్రిపరేషన్ పైన బుట్టా ఫౌండేషన్ తరుపున నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్రత్యేక శిక్షణ అందించి వారికి అనంతరం ప్రైవేటు రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ లింక్ ద్వారా అప్లై చేసి జిరాక్స్ పత్రాలను స్థానిక బుట్టా ఫౌండేషన్ కార్యాలయంలో తప్పనిసరిగా ఈ నెల (సెప్టెంబర్ )15 వ తేది లోపు సమర్పించవలెను. వివరములకు : 9848644999, 8332918999. ఈ సందర్భంగా ఉచిత శిక్షణకు సంబదించి పోస్టర్ ని విడుదల చేసారు. ఈ కార్యక్రమము లో జాతీయ బీసీ. సంఘం సెక్రటరీ నక్కలమిట్ట శ్రీనివాసులు , బ్లూ మూన్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ హుస్సేన్, బుట్టా ఫౌండేషన్ సిబ్బంది , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్ర చందనం స్మగ్లర్లు ఆరెస్టు

కడప కడప జిల్లా లోని ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎర్రచందనం స్మగ్లర్లపై కడప పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. అంతర్ జిల్లా ఎర్రచందనం ముఠాను ఒంటిమిట్ట పోలీసులు, రెడ్ శ్యాండల్ టాస్క్ ఫోర్స్ అరెస్టు చేసారు. సుమారు ఒక టన్ను బరువున్న 49 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు రెండు మోటార్ సైకిళ్ళు 9 సెల్ఫోన్లతో పాటు ఎర్రచందనం నరికివేతకు ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ అన్బు రాజన్ వివరాలు వెల్లడించారు.ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రెండు కోట్లు పెంచేసిన ప్రామిసింగ్ హీరో!



కెరీర్ ప్రారంభం నుంచి కొత్త తరహా సినిమాలతో ఆకట్టుకుంటూ వస్తున్నారు ప్రామిసింగ్ హీరో శర్వానంద్. అయితే గత కొంత కాలంగా ఈ హీరోకు ఆశించిన స్థాయి సక్సెస్ లు పలకరించడం లేదు. అయినా సరే మార్కెట్ ప్రీ రిలీజ్ బిజినెస్ మాత్రం ఎక్కడా చెక్కు చెదరడం లేదు. దీంతో శర్వాకు బ్యాక్ టు బ్యాక్ క్రేజీ ప్రాజెక్ట్ లు లైన్ కడుతున్నాయి. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా ప్రతి సినిమాకు రూ. 8 కోట్లు పారితోషికం తీసుకుంటున్న శర్వా తాజా మూవీకి మాత్రం రెండు కోట్లు పెంచేశాడట.శర్వా లేటెస్ట్ మూవీ రెమ్యునరేషన్ రూ. 10 కోట్లు అని తెలిసింది. 'ఆడవాళ్లు మీకు జోహార్లు' తరువాత శర్వా నటించిన 'ఒకే ఒక జీవితం' సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తమిళ తెలుగు భాషల్లో ఏక కాలంలో రూపొందించిన ఈ మూవీపై శర్వానంద్ భారీ అంచనాలే పెట్టుకున్నాడు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో ఈ మూవీని రూపొందించారు.ఇదిలా వుంటే ఇటీవల కొంత బొద్దుగా మారిన శర్వా ఈ మూవీ కోసం భారీగా బరువు తగ్గి స్లిమ్ లుక్ లోకి వచ్చేశాడు. కొత్త సినిమా కోసం శర్వా కొత్త లుక్ లోకి మారిపోయాడు.దాదాపు ఎనిమిది నెలల విరామం తరువాత శర్వానంద్ సోమవారం తన కొత్త ప్రాజెక్ట్ ని ప్రారంభించిన విషయం తెలిసిందే. కృష్ణచైతన్య ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై ఈ మూవీని టి. జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.పొలిటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ కోసం శర్వానంద్ రెమ్యునరేషన్ కింద రూ. 10 కోట్లు తీసుకుంటున్నారట. ఇంతకు ముందు ప్రతి సినిమాకు రూ. 8 కోట్లు తీసుకునే శర్వా మారిన మార్కెట్ ని దృష్ట్యా రూ. 10 కోట్లు తీసుకోవడం గమనార్హం. ప్రస్తుతం తెలుగు సినిమా నాన్ థియేట్రికల్ బిజినెస్ పెరిగింది. దాంతో రెమ్యునరేషన్ లు కూడా అందుకు తగ్గట్టుగానే పెరుగుతున్నాయి. ఆ కారణంగానే శర్వా రెమ్యునరేషన్ కూడా పెరిగిందని ఇన్ సైడ్ టాక్.

# చిరుని 'ఆచార్య' భయం వెంటాడుతోందా?



భారీ అంచనాలు పెట్టుకున్న సినిమాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోతే చాలా డిజప్పాయింట్ అవుతాం. మెగాస్టార్ చిరంజీవి కూడా 'ఆచార్య' ఫలితంతో తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించిన ఈ మూవీలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ప్రధానంగా చరణ్ పాత్రని పెంచడం వల్లే సినిమా ఫలితం తారుమారైందనే వాదనలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా భారీ డిజాస్టర్ అనిపించుకుని మెగాస్టార్ కు కొరటాలకు భారీ షాకిచ్చింది. సినిమా విడుదలై ఇన్ని నెలలు అవుతున్నా ఆ భయాలు ఇప్పటికీ మెగాస్టార్ ని వెంటాడుతూనే వున్నాయి.ఈ మూవీ తరువాత చిరంజీవి మలయాళ సూపర్ హిట్ ఫిల్మ్ 'లూసీఫర్' ఆధారంగా తెరకెక్కిన 'గాడ్ ఫాదర్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మోహన్ రాజా డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఇప్పటి వరకు చిరు ఆశించిన స్థాయిలో బజ్ ని క్రియేట్ చేయలేకపోయింది.ఫస్ట్ లుక్ టీజర్ రిలీజ్ చేసినా 'గాడ్ ఫాదర్' కు రావాల్సిన బజ్ క్రియేట్ కాలేదు. కారణం చిరు సినిమా అనే ఇంపాక్ట్ ని టీజర్ కలిగించకపోవడమే. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన సినిమా అయినా ఈ మూవీపై ఇప్పటి వరకు ఏమాత్రం బజ్ ని చిత్ర బృందం కలిగించలేకపోయింది. 'ఆచార్య' డిజాస్టర్ కారణంగా ప్రేక్షకుల్లో ఈ మూవీపై పెద్దగా ఆసక్తిని క్రియేట్ చేయడంలో మేకర్స్ విఫలం అయ్యారనే కామెంట్ లు వినిపిస్తున్నాయి.ఇవి చిరు దాకా వెళ్లడంతో ఆయన కూడా కొంత అసంతృప్తితో వున్నారట. సినిమా రిలీజ్ కి నెలరోజులు కూడా లేకపోవడంతో ఎలాగైనా కొత్త కంటెంట్ తో సినిమాకు బజ్ ని క్రియేట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఇందు కోసం ప్రత్యేకంగా ఓ టీమ్ ని రంగంలోకి దింపాలనుకుంటున్నారట. అంతే కాకుండా సినిమా గురించి ప్రత ఒక్కరూ ప్రత్యేకంగా చెప్పుకునేలా పలు కార్యక్రమాలని ప్రత్యేక ఇంటర్వ్యూలని ప్లాన్ చేయిస్తున్నారట.ఇదంతా గమనించిన వారు మాత్రం చిరుని 'ఆచార్య' భయం ఇంకా వెంటాడుతోందని ఇండస్ట్రీ వర్గాలు కామెంట్ చేస్తున్నాయని తెలిసింది. 'గాడ్ ఫాదర్'లో నయనతారతో పాటు హీరో సత్యదేవ్ సముద్రఖని సునీల్ మురళీశర్మ గంగవ్వ బ్రహ్మాజీ బిగ్ బాస్ దివి అతిథి పాత్రలో దర్శకుడు పూరి జగన్నాథ్ తదితరులు నటిస్తున్నారు. మూవీకి సంగీతం తమన్ ఫొటోగ్రఫీ నీరవ్ షా.

# ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ



-నేడు ఆయన జయంతి

-తెలంగాణ బాష దినోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం ప్రతిధ్వని కాళోజి నారాయణరావు .రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం కాళోజి. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు.తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి–అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు 1914, సెప్టెంబరు 9 న కర్ణాటక రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్లా పాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీ లోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ హైస్కూలు లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న లా కళాశాల నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయోద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయరానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది. మాడపాటి హనుమంతరావు , సురవరం ప్రతాపరెడ్డి , జమలాపురం కేశవరావు , బూర్గుల రామకృష్ణారావు , పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్యసాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు ఆయనకు నగర బహిష్కరణశిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూరు విశ్వవిద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికయ్యాడు. కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు.కాళోజి న్యాయవాద విద్య అభ్యసించినా వృత్తి ముందుకు సాగలేదు. కవిత్వం రాసినా ప్రజా చైతన్య మార్గమే ఆయన లక్ష్యం. రాజకీయాలు ఆయన ప్రాణం. కాళోజి రామేశ్వరరావు ఆయన అన్న, ఉర్దూ కవి. తమ్ముడికన్నా అన్న ఆరు సంవత్సరాలు పెద్ద. కాళోజీ అసలు పేరు–రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రాం రాజా కాళోజి– తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ జన్మించిన అయిదారు నెలలకే రమాబాయమ్మ చనిపోవడంతో అన్నే అమ్మగా మారి తమ్ముడు కాళోజిని పెంచి పెద్దచేశాడు. "నా ఏడవ నెలలో అన్నగారి భుజాలమీద ఎక్కిన నేను నా 80వ ఏట కూడా ఆ భుజాలమీద అట్లనే ఉన్న. ఆయన అట్లనే మోస్తున్నాడు!" అన్నాడు. రాయ్ ను యూనివర్శల్ పర్సన్ అనేవారు. ఆంధ్రప్రదేశ్ కావాలని కోరిన కాళోజీ, 1969 లో ప్రత్యేక తెలంగాణాను సమర్థించి, అలాగే నిలిచిపోయాడు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుపై పోటీ చేశాడు కాళోజీ. డిపాజిట్ పోయింది. ఆయన తన ఖండకావ్య సంపుటానికి 'నా గొడవ' అని పేరు పెట్టాడు. అదే కవి ప్రతిభ. అదే కవి చెప్పవలసిందీను. ఇది కవి గొడవగానే అనిపించినప్పటికీ చదివిన వారికి ఇది తమ గొడవగానే అర్థమవుతుంది. ఇది విశాల జగత్తు ప్రజలందరి గొడవ - శ్రీశ్రీ ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక– కాళోజి 'పుటక నీది–చావు నీది–బతుకంతా దేశానిదీ' --- జయప్రకాశ్ నారాయణ మరణించినపుడు కాళోజి 1943 లోనే ఆయన కథల్ని కాళోజీ కథలు పేరుతో అప్పట్లో హైదరాబాదు లో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణాగ్రంథమాల సంస్థ తన పద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190